మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 18 జూన్ 2024 పేజీలు 8

# ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ

## శుభకాంక్షలు తెలిపిన అచ్చంపేట ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో సోమవారం బక్రీద్ పండగను పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనార్టీ సోదరులు పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్థనలు ముగించుకొని వస్తున్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకైనా పవిత్ర బక్రీద్ ప్రవచనాన్ని ముస్లిమ్స్ సోదరులు ఎంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని ముస్లిం సోదర సోదరీమణులకు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి గౌస్ పాష, ఇమ్రాన్, ముజీబ్, అక్రమ్ , మహబూబ్ అలీ మరియుస్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాసులు,కటకం రఘురాం, మైరే శ్రీను,రాజేందర్, హరిశ్చంద్ర, దొడ్ల నర్సయ్య యాదవ్, తిరుపతయ్య గౌడ్, కపిలవాయి శేఖర్, కొండూరు చంద్రశేఖర్ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన బస్సు ప్రారంభం




**గండీడ్ మేజర్ న్యూస్:** పరిగి నుండి జిన్నారం, జక్లపల్లి, చిన్నవార్వాల్, పెద్ద వార్వాల్, సాలార్ నగర్, లింగాయపల్లి,రంగారెడ్డి పల్లి, సల్కర్ పేట్, మన్సూర్ పల్లి తండా, పంచలింగాల తండా, కొండాపూర్, బల్సురుగొండ, పగిడ్యాల గ్రామాల మీదుగా కొత్లబాద్ వరకు నూతన బస్సును ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేతగా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.గ్రామాలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గ్రామాల విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి వేరే ప్రాంతానికి వెళ్లాలి అంటే ఆటోలనే ఆశ్రయించి ఎన్నోసార్లు ప్రమాదానికి గురై గాయాల పాలైన ఘటనలు ఉన్నాయి.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బస్సు ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు ధర్నాలు నిర్వహించి,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని 4 సంవత్సరాల తర్వాత ప్రజల కోరిక మేరకు బస్సు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు,పుల్లారెడ్డి, ఎంపీటీసీ వెంకట్ రామ్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,నాయకులు ఆశి రెడ్డి,పులిందర్ రెడ్డి,వెంకట్ యాదవ్,టిక్యా నాయక్,కొట్య నాయక్ పాల్గొన్నారు.

# తక్షణ వైద్య సేవలకై ఆర్టీసీ బస్సులో బాధితురాలిని తరలింపు

**- బాధితురాలిని ప్రభుత్వ ఆసుపత్రికి తెచ్చి మానవత్వం చాటుకున్న ఆర్టిసి డ్రైవర్**



**లింగాల, మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో తల్లడిల్లి పోతున్న ప్రయాణికురాలిని తక్షణ వైద్య సేవల నిమిత్తం ఆర్టిసి బస్సునే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చి మానవత్వం చాటుకొని అందరికి ఆదర్శంగా నిలిచాడు ఆర్టీసీ డ్రైవర్. అత్యవసర పరిస్థితిలో తాను నడిపే బస్సునే అంబులెన్స్ గా మార్చి బాధితురాలిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చిన ఘటన లింగాలలో సోమవారం జరిగింది. వివరాలలోకి వెళితే పదర మండలానికి చెందిన పూజ శ్రీ తమ్ముడు లింగాలలోని గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు.పూజ శ్రీ తన అమ్మ, అక్కలతో కలిసి తమ్ముడిని చూడడానికి అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టిసి బస్సులో ప్రయాణించింది. లింగాలకు సమీపంలో బస్సులోనే ఆమెకు ఫిట్స్ వచ్చి ఎంతకు తగ్గకపోగా మరింత పెరిగి బాధితురాలు తల్లడిల్లుతూ కొట్టుకుంటూ ఉండటంతో అప్రమత్తమైన ఆర్టీసీ డ్రైవర్ అర్జున్ వెంటనే లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి సిబ్బందితో కలిసి, ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ బాధిత బాలికను ఆస్పత్రిలోకి తీసుకెళ్లారు. బాధితురాలిని ప్రాథమిక చికిత్స అందించిన డాక్టర్ ప్రశాంత్ మెరుగైన వైద్య సేవల నిమిత్తం 108 అంబులెన్స్ లో నాగర్కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అచ్చంపేట మండలం ఐనోల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. ఆపదలో ఉన్న బాధిత కుటుంబాన్ని ఆదుకుంటూ వైద్య సేవలు అందే విధంగా చూసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ను పలువురు అభినందించారు.

# డబుల్ బెడ్ రూం గృహాల కాలనీ పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణం మౌలాలీ గుట్ట వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీని ఆదివారం జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీ లో నిర్మించిన 672 డబుల్ బెడ్ రూం గృహాల కాలనీ,డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించి గృహ నిర్మాణ శాఖ ఈ.ఈ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహబూబ్ నగర్ పట్టణం లో మౌలాలీ గుట్టల వద్ద ప్రశాంత వాతావరణం లో G +2 లో 28 బ్లాక్ లలో 672 డబుల్ బెడ్ రూం గృహాలను గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్మించారు. ఫ్లోర్ కు 8 డబుల్ బెడ్ రూం ల చొప్పున ఒక బ్లాక్ లో 24 గృహాలు గృహాలు నిర్మించారు.మొదటి దశలో 588,రెండవ దశ లో 84 మొత్తం 672 డబుల్ బెడ్ రూం లను నిర్మాణం చేసినట్లు గృహ నిర్మాణ శాఖ



ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వైద్యం భాస్కర్ కలెక్టర్ కు వివరించారు.672 గృహాలలో 588 గృహాలు లబ్దిదారులకు కేటాయింపు చేసినట్లు,హ్యాండోవర్ చేయాల్సి ఉందని తెలిపారు. డబుల్ బెడ్ రూం కాలనీలో 7 కోట్ల 85 లక్షల 27 వేల రూ. లతో మౌలిక సదుపాయాలు కల్పనకు మంజూరుకు ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన వివరించారు. ఇందులో విద్యుత్ సరఫరాకు పోల్స్,విద్యుత్ లైన్ లు,ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కు 69 లక్షల 30 వేల రూ.లు,4 కోట్ల86 లక్షల 10 వేల రూ. ల తో త్రాగు నీటి సరఫరాకు,ఒక కోటి76 లక్షల 18 వేల రూ.లతో మురుగు నీటి పారుదల కు,అంతర్గత రహదారులకు 53 లక్షల 69 వేల రూ.లు అంచనా తో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వైద్యం భాస్కర్, ఏ. ఈ.విజయ్ కుమార్ లు ఉన్నారు.

# యమ పాషాలుగా మారిన విద్యుత్తు తీగలు

**- భయాందోళనకు గురవుతున్న రైతులు - సరిచేయాలని అధికారులకు వేడుకోలు**



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రం నుండి మల్లేపల్లి రోడ్డులో గల పౌల్ట్రీ ఫాం సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతూ యమ పాషాలుగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుంచి ఇదే పరిస్థితి ఉందని, విద్యుత్ తీగలు చేతికి అందెంత ఎత్తులో వేలాడుతుండడంతో వారం రోజుల క్రితం ఇద్దరు రైతులకు విద్యుత్తు షాక్ కూడా తగిలిందని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు. ప్రాణపాయం నుండి బయటపడ్డాం కుమ్మరి మల్లయ్య, రైతు రాజాపూర్ వేలాడుతున్న విద్యుత్తు తీగలను గమనించకపోవడంతో గత వారం కిందట ట్రాక్టర్ తో పొలాన్ని చదును చేసేందుకు వచ్చిన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన తక్కెనపల్లి నందు, తక్కెనపల్లి శ్రీకాంతులకు విద్యుత్ షాక్ తగిలింది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో తమ ప్రాణాలను బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నాం. పనుల నిమిత్తం వ్యవసాయ పొలానికి వెళ్లాల్సి వస్తే ఆ దారి గుండా వెళ్లేందుకు జంకుతున్నాం. సంబంధిత విద్యుత్తు అధికారులు చొరవ తీసుకుని వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయాలని కోరుతున్నా. –కుమ్మరి మల్లయ్య, రైతు రాజాపూర్ వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయిస్తా విద్యుత్ శాఖ ఏఈ సుజాత మండల కేంద్రం నుండి మల్లేపల్లి దారిలో గల పౌల్ట్రీ ఫార్మ్ సమీపంలో చేతికి అందేంత ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేసేందుకు కృషి చేస్తాను. తమ సిబ్బందిని పంపించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తా –సుజాత విద్యుత్ శాఖ ఏఈ రాజాపూర్

సూర్య
www.suryaa.com
మంగళవారం
18 జూన్ 2024

# భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవ వేడుకలు

## - ఘనంగా కళ్యాణ మహోత్సవం







**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండలం లోని శ్రీపురం గ్రామంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ భూనీలా సమేత రంగనాథ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, పల్లకి సేవ అనంతరం వేరాది మంది భక్తుల సమక్షంలో రంగనాథ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది గోవింద నామస్వరలతో శ్రీపురం మార్మోగింది జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు కళ్యాణోత్సవం తిలకిచ్చేందుకు పోటెత్తారు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా స్థానిక మహిళా భక్తులు కోలాటాలు నృత్యాలతో సందడి చేశారు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు సాయంత్రం మాడవీధుల్లో రథోత్సవం కార్యక్రమం శోభాయమానంగా జరిగింది గోవిందా అంటూ శ్రీ రంగనాథ స్వామి వ్రతాన్ని భక్తులు లాగుతూ ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి విజయ్ ఉపాధ్యాయ, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బండారు శ్రీనివాస రెడ్డి, నాగర్ కర్నూల్ సిఐ కనకయ్య 7గౌడ్,ఆలయ ధర్మకర్త రంగాచార్యులు, కమిటీ చైర్మెన్ రామకృష్ణా రెడ్డి, నర్సింహా రెడ్డి, శ్రీధర్ రెడ్డి చంద్ర నారాయణ, నిరంజన్, ప్రసాద్, గోపీనాథ్..మాధవ రెడ్డి, వరదయ్య.తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మండపం కోసం రూ 10 లక్షలు... 500 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీపురం శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్సీ కూచిపూడి దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. తమకు శ్రీ రంగనాథ స్వామి కులదైవంగా ఉన్నారని ,ఆలయ ఆవరణలో నిర్మించతలపెట్టిన కళ్యాణ మండపం కోసం తన బడ్జెట్ నుంచి రూ 10 లక్షలు నిధులు అందిస్తానని ప్రకటించారు. అదే విధంగా దేవాదాయ శాఖ ద్వారా గతంలోనే గాలి గోపురం నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసారని, నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పదర లో ఘనంగా బక్రీద్ పర్వదినం,



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో సోమవారం నాడు ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం ఒకరికొకరు ఆ లింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం మండల పరిధిలోని గుట్ట మీది తాండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గణేష్ అచ్చంపేట మండల పరిధిలోని లింగోటం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రధాన రహదారి పక్కన అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గణేష్ మృతదేహాన్ని పరిశీలించి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జటప్రోలు లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో బక్రీద్ పండుగను ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్త బట్టలు ధరించి ఈద్గా దగ్గర ఇమామ్ నమాజ్ చదివారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ ముఖ్య ఉద్దేశం. బక్రీద్ రోజున ముస్లింలు అందరు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకుంటారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



**లింగాల, మేజర్ న్యూస్:** సమైక్యతను, సమానత్వాన్ని, సౌరతృత్వాన్ని పెంపొందిస్తూ త్యాగానికి ప్రతికగా నిలిచే బక్రీద్ పండుగలు ముస్లిం సోదరులు సోమవారం లింగాల మండలం లోని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బక్రీదు పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ముస్లిం సోదరులు భక్షేత్రలతో జరుపుకున్నారు లింగాలలో ఈద్గ వద్దకు సామూహికంగా కలిసి వెళ్లిన ముస్లిం సోదరులు పవిత్ర ప్రార్థనలు నిర్వహించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను భయపడకుండా అల్లాపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశం ఇస్తుందని ముస్లిం మత పెద్దలు తమ సందేశంలో పేర్కొన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో హిందువులు కూడా పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తెచ్చి కోచ్ లను నియమించాలి.

### జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి:ఎడ్మ శ్రీను యాదవ్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని వాటిలో సరైన కోచ్ లను నియమించి క్రీడా ప్రాంగనాలను వినియోగంలోకి తీసుక రావాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ సోమవారం ఒక ప్రకటనల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా ప్రాంగణాలు నిర్మించడం జరిగిందని అన్నారు.క్రీడాకారులను తయారు చేయాలనే సదుద్దేశంతో క్రీడా ప్రాంగణాల నిర్మాణాలకు లక్షలు ఖర్చుపెట్టిన నేటికి మాత్రం అందులో సంబంధిత కోచ్ లను నియమించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది నిరుద్యోగ పీఈటీ లు ఉన్నారని ప్రతి ఏడాది మరో రెండు వేల మంది పిఈటిలు శిక్షణ పూర్తి చేసుకుని బయటికి వస్తున్నారని ఆయన తెలిపారు.క్రీడా ప్రాంగణాల్లో కోచ్ లను నియమించి సరైన శిక్షణ ఇప్పిస్తే క్రీడారంగంలో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలు, కళాశాలలో కూడ సరిపడా వ్యాయామ ఉపాధ్యాయులు లేరని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో వ్యాయామ విద్యను ప్రవేశపెట్టినట్లయితే దేశానికి క్రీడల్లో మంచి గుర్తింపుతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ అందజేసిన ఎమ్మెల్యే.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. విద్యార్థులు కరాటే పట్ల ఉన్న ఆసక్తి ప్రతిభను చూపిన విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న అవిశ్వాస తీర్మాన గడువు

- అవిశ్వాస తీర్మానంపై ఉసెత్తని నేతలు
- కోర్టు మెట్లెక్కనున్న పంచాయతీ




మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయం

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 17) :మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికానర్సింహా రెడ్డిపై పెట్టాల్సిన అవిశ్వాస తీర్మానం గడువు నేటితో ముగియనుంది. అవిశ్వాస తీర్మానంపై 16 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ కు అవిశ్వాస తీర్మాన కాపీ ఇచ్చి నేటితో 30 రోజులు గడుస్తున్నాయి. కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం కాపీ ఇచ్చిన అనంతరం 30 రోజుల వరకు గడువుంటుంది. ఈ 30 రోజుల లోపట అవిశ్వాస తీర్మానానికి తేదీలను ఖరారు చేసి అవిశ్వాస తీర్మాన కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉంటుంది. కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం కాపీ ఇచ్చి నేటితో 30 రోజులు గడవడంతో అవిశ్వాస తీర్మానం నిర్వహణపై కలెక్టర్ నుండి ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో అవిశ్వాసం లేనట్లేనని తెలుస్తుంది. మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికానర్సింహా రెడ్డిపై వ్యతిరేకంగా 16 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి గత నెల 16న కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం కాపీ అందజేశారు. కలెక్టర్ సైతం 16 మంది కౌన్సిలర్ల సంతకాల వెరిఫికేషన్ కోసం తీర్మాన కాపీని పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి కార్యాలయానికి పంపించారు. కౌన్సిలర్ సంతకాలు ఒకే అంటూ పురపాలక సంఘం కార్యాలయం నుండి తిరిగి కలెక్టరేట్ చేరుతుంది. ఇక అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం చూసుకోవడమే ఆలస్యమంటూ కలెక్టర్ ఉత్తర్వుల కోసం 16 మంది కౌన్సిలర్లు ఎదురు చూశారు.

**అడ్డుపడ్డ కాంగ్రెస్ అగ్ర నేతలు :**

అవిశ్వాస తీర్మానం కోసం ముహూర్తం సైతం ఖరారు చేసుకుని కలెక్టర్ ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న 16 మంది కౌన్సిలర్ల ఆశలపై కాంగ్రెస్ కు చెందిన ఇద్దరు అగ్రనేతలు అడ్డుపడడంతో కౌన్సిలర్ల ఆశలపై నీళ్లు జల్లినట్లయింది. పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి తీరు నచ్చక ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే కాంగ్రెస్ కు చెందిన అగ్ర నేతలే అడ్డుపడడంతో 16 మంది కౌన్సిలర్లు షాక్ కు గురయ్యారు. 16 మంది కౌన్సిలర్లలో 13 మంది కౌన్సిలర్లు పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి తీరు నచ్చక బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వస్తే కాంగ్రెస్ లో సైతం వారికి చుక్కెదురైందని విమర్శలు వినిపిస్తున్నాయి. అవిశ్వాసానికి పార్టీ సీనియర్లు సహకరించకపోవడంతో భవిష్యత్తు కార్యచరణ ఏంటి అంటూ 16 మంది కౌన్సిలర్లు ఆలోచనలో పడ్డారు.

**కోర్టు మెట్లు ఎక్కనున్న పంచాయితీ :**

మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశ్వాసానికి సహకరించక పోవడంతో చివరి అస్త్రంగా కోర్టును ఆశ్రయించాలని 16 మంది కౌన్సిలర్లు యోచిస్తున్నట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన బలం కాంగ్రెస్ పార్టీకి ఉన్నప్పటికీ పార్టీకి చెందిన ఇద్దరు అగ్ర నాయకులు అడ్డుపడడంతో విధిలేక కోర్టు ద్వారానైనా అవిశ్వాస తీర్మానాన్ని పెట్టించేలా కోర్టును ఆశ్రయించాలని సదరు కౌన్సిలర్లు అనుకుంటున్నట్లు తెలుస్తుంది.

# ఈద్గాలో ఘనంగా బక్రీద్ పండుగ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్,17) : ముస్లిం సోదరులు అత్యంత పెద్ద పండుగలలో బక్రీద్ రెండవ పెద్ద పండుగగా నిర్వహించుకుంటారు.సోమవారం శామీర్‌పేట ఈద్గా లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అలయ్ బలయ్ చేసి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు ఇబ్రాహీం అలైహి స్సాలామ్ అల్లా ఆదేశానుసారం తన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి సిద్ధం కావటం జరుగుతుంది. కుమారుడు అని కూడా చూడకుండా అల్లా ఆదేశానుసారం తాను చేసే త్యాగానికి నిరతిగా బక్రీద్ పండుగను (ఈదుల్ అధా) చేసుకోవటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పండుగను అందరు కలిసి మెలిసి సోదర భావంతో చేసుకోవటం జరుగుతుందని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. ప్రార్థనల్లో అఫ్జల్ ఖాన్ తో పాటు జామా మసీదు సదర్ మహ్మద్ యూసఫ్, హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్, షఫీయొద్దీన్, సమీయొద్దీన్, మతీన్, చాంద్ పాషా, నజమ్, మహెబూబ్ జానీ, ఉమ్మర్, నాసర్ అలీ, అరాఫత్, ఆజం, మహ్మద్ ఇర్ఫాన్, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్, మహ్మద్ ఫారూఖ్, అజ్మత్, ఉబేద్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 28 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

- ఒకేసారి భారీ సంఖ్యలో ఐపీఎస్‌లకు స్థానచలనం
- పలువురికి ఎస్పీలుగా పోస్టింగ్‌లు
- కొందరికి డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు

**వికారాబాద్, జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 17)ః**

తెలంగాణలో భారీ ఎత్తున ఐపీఎస్ లకు స్థాన చలనం కలిగింది. ఒకేసారి 28 మంది ఐపీఎస్ అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, ఏసీబీ జేడీగా రితిరాజ్ లను నియమించారు.

| ఐపీఎస్ అధికారి పేరు | బదిలీ అయిన స్థానం |
|---|---|
| 1. అశోక్ కుమార్ | జగిత్యాల ఎస్పీ |
| 2. సన్ ప్రీత్ సింగ్ | సూర్యాపేట ఎస్పీ |
| 3. రాహుల్ హెగ్డే | హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ |
| 4. ఎల్.సుబ్బారాయుడు | డీజీపీ కార్యాలయం |
| 5. టి.శ్రీనివాసరావు | జోగులాంబ గద్వాల్ ఎస్పీ |
| 6. రితిరాజ్ | ఏసీబీ జాయింట్ డైరెక్టర్ |
| 7. డీవీ శ్రీనివాసరావు | కొమురంభీం ఆసిఫాబాద్ ఎస్పీ |
| 8. కె.సురేశ్ కుమార్ | బాలానగర్ డీసీపీ |
| 9. జానకి ధరావత్ | మహబూబ్ నగర్ ఎస్పీ |
| 10. హర్షవర్ధన్ | సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ |
| 11. విశ్వజిత్ కంపాటి | సీఐడీ ఎస్పీ |
| 12. బి.రాజేశ్ | శంషాబాద్ డీసీపీ |
| 13. కె.నారాయణరెడ్డి | వికారాబాద్ ఎస్పీ |
| 14. ఎన్.కోటిరెడ్డి | మేడ్చల్ జోన్ డీసీపీ |
| 15. నితికా పంత్ | రాష్ట్ర స్పెషల్ పోలీస్ 2వ బెటాలియన్ కమాండెంట్ |
| 16. పీజేపీసీ ఛటర్జీ | రాష్ట్ర స్పెషల్ పోలీస్ 2వ బెటాలియన్ కమాండెంట్ |
| 17. శరత్ చంద్ర పవార్ | నల్గొండ ఎస్పీ |
| 18. చందన దీప్తి | రైల్వేస్ ఎస్పీ (సికింద్రాబాద్) |
| 19. షేక్ సలీమా | వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ |
| 20. ఎంఏ బారీ | డీజీపీ కార్యాలయం |
| 21. పాటిల్ సంగ్రామ్ సింగ్ | సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ |
| 22. పి.సాయి చైతన్య | యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎస్పీ |
| 23. సాధనా రష్మి పెరుమాళ్ | హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ |
| 24. రోహిణి ప్రియదర్శిని | డిచ్ పల్లి 7వ బెటాలియన్ కమాండెంట్ |
| 25. బి.రామ్ ప్రకాశ్ | డీజీపీ కార్యాలయం |
| 26. బి.రాజమహేంద్ర నాయక్ | జనగామ వెస్ట్ జోన్ డీసీపీ |
| 27. పి.సీతారామ్ | డీజీపీ కార్యాలయం |
| 28. ఏ.భాస్కర్ | మంచిర్యాల్ డీసీపీ |

# ఈ హాస్టల్లో వసతులు నిల్.. సమస్యలు ఫుల్...

**నీటి కొరతతో అష్టకష్టాలు...!**

మెడికల్ కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో తీవ్రమైన నీటి కొరత ఉన్నట్లు తెలుస్తుంది. వికారాబాద్ మున్సిపల్‌ట్యాంకర్ ద్వారా హాస్టల్‌కు సరఫరా చేస్తున్నప్పటికీ చాలీ చాలని నీటి సరఫరాతో విద్యార్థులు అష్టకష్టాలు పడుతూ రోజులు గడుపుతున్నారు. ఇందులో ఆశ్చర్యకర విషయం ఏంటంటే.. విద్యార్థులకు త్రాగుటకు కూడా ట్యాంకర్ వాటరే సరఫరా చేయడం గమనార్హం. సరిగ్గా ఫిల్టర్ కాని ఈ నీరు తాగడం వల్ల విద్యార్థినిలు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు. అయినప్పటికి అరకొర వసతులతో నరకయాతన భరిస్తు రోజులు గడుపుతున్నారు. అంతేకాకుండా వాష్ రూమ్‌లలో సరైన నీటి సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని సమాచారం.

**హాస్టల్‌లోకి విష సర్పాలు..!**

హాస్టల్ చుట్టు పరిసరాలు అస్తవ్యస్తంగా ఉండి పిచ్చిమొక్కలు పెరగడంతో విద్యార్థులు ఉండే రూమ్‌లలోకి విషసర్పాలు కూడా వచ్చిన సంఘటనలు ఉన్నట్లు తెస్తుంది. అంతేకాకుండా ఎలుకల వల్ల కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ లగేజ్‌లను రూమ్‌లలో కింద పెడితే ఎలుకలు కుట్టి వాటిని పాడు చేస్తున్నాయని అందుకు తమ లగేజ్‌ను బెడ్‌లపై పెట్టి నిద్రపోయే పరిస్థితులు దాపురించినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విలువైన పుస్తకాలను కూడా ఎలుకలు కుట్టి నాషనం చేస్తున్నాయని నిరాశ చెందుతున్నారు. ఎలుకలతో, విష సర్పాల భయానికి విద్యార్థుల ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని నివాసం ఉండే పరిస్థితి కనిపిస్తుంది. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని అనుక్షణం భయం.. భయం..తో విద్యార్థినిలు తమ విద్యను కొనసాగిస్తున్నారు.

**మౌళిక సదుపాయాలు నిల్**

ప్రతి ప్రభుత్వ హాస్టల్‌లో మౌళిక సదుపాయాలు సంబంధిత అధికారులు తప్పకుండా కల్పించాల్సి ఉంటుంది. కళాశాల యాజమాన్యం మౌళిక సదుపాయాలు సమకూర్చడంలో ప్రధాన పాత్ర పోషించాలి. విద్యార్థినిలకు అవసరమైన సదుపాయాలు కల్పించి ప్రభుత్వానికి బిల్స్ పెట్టుకోవాల్సి ఉంటుంది. కాని ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్‌లో ఓ ఒక్కటి కూడా సరైన విధంగా విదార్థులకు సరపడ ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం. కనీసం డస్ట్‌బిన్‌లు కూడా సరిగ్గా లేవంటే హాస్టల్ పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**నూతన కలెక్టర్ సారూ స్పందించాలి..**

జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న ఈ హాస్టల్ నుండి తమకు విముక్తి కల్పించాలని మెడికల్ కళాశాల విద్యార్థినిలు కోరుతున్నారు. తమ ఎన్నో సమస్యలు ఎదుర్కొని హాస్టల్‌లో ఉండవాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి వసతులు లేకుండా అస్తవ్యస్తంగా ఉన్న ఈ భవనం నుండి వేరే భవనంలోకి మార్చాలని కోరుతున్నారు.

# ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి విరాళం రూ.2,10,000లు

## దాత మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్



కీసర,మేజర్ న్యూస్(జూన్,17): శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ గుడి పునర్ని ర్మాణంలో బాగంగా చీర్యాల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేంధర్ ఆలయ నిర్మాణం కొరకు విరాళం రూ.లు 2,10,000.ప్రకటించారు. నిర్మాణ కర్త మేస్త్రీ తాతారావుకు రూ. లు. 50,000 అడ్వాన్స్‌గా సోమవారం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి ఆశీస్సులు,కరుణ కటాక్షం దాతలపై ఉంచాలని అమ్మ వారిని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు, బాలకృష్ణ,శ్రీనివాస్, అనిల్,చందర్,అశోక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలో గాదిర్యల్ గ్రామంలో బోడ అంజిలయ్య అనే వ్యక్తి 15 రాత్రి 12. గంటల సమయంలో గుండెపోటు రావడంతో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తాను అందుబాటులో లేనందువలన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులచే వారి కుటుంబానికి 5000వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల బాలరాజ్, జె వెంకట్ రాములు. కేశవులు, గండిటి చంద్రయ, ఇరివింటి వెంకటయ్య, గండిటి అంజిలయ్య, టి యాదయ్య, రాములు, హనుమయ్య, చంద్రయ్య, గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ వేడుకలు.. ఈద్గాల వద్ద ప్రార్థనలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు మిడ్జిల్ తో పాటు రాణిపెట్ దోనూర్ బోయిన్పల్లి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించి ఈద్గాల వద్ద ప్రార్థన చేయడం ఆకర్షించింది మత గురువుల అనుసారంగా ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలైబలై చేసుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మత గురువులు దైవాజ్ఞను అనుసరించి సమాజయుతం కోరి ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలని సందేశం భక్తి మతకు అందిస్తుందని తెలిపారు. తమకు కలిగిన దాంట్లో నుంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రబ్బాని స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్. ముస్లిం సోదరులు జహంగీర్ మహబూబ్ నబ్బి పాష సయ్యద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### రాజాపూర్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు




**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరులకు ముఖ్య పండగలు రెండు. ఒకటి ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్), మరొకటి ఈద్ ఉల్ జుహా (బక్రీద్). ఇందులో బక్రీద్ త్యాగానికి ప్రతీకగా భావిస్తారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే మక్కా పుణ్యక్షేత్రాన్ని జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని ఈ విషయాన్ని అనుసరించే క్రమంలో జరిగే యాత్ర హజ్ అని.. ముస్లిం కాలమానిని ప్రకారంలో ఫసలిలోని జిల్హాద్ నెలలో పదో రోజున ఈ పండగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన తాహాసిల్దార్ ఎల్లయ్య




**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలో కౌకుంట్ల, పుట్టపల్లి, ముచ్చింతల, వెంకంపల్లి, పేరూరు, వెంకటగిరి, ఇస్రంపల్లి, గ్రామాలలో మైనార్టీ పెద్దల ఆధ్వర్యంలో ముస్లింలు పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం మసీదులు ,ఈద్గల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని సమర్పించుకుంటూ బక్రీద్ ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటాం అని ఇమామ్ సాబ్ మౌలానా ఇషాక్ తెలిపారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. పేద, ధనిక, అన్న తారతామ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనార్టీలందరూ ఒకరికొకరు అలాయి బలాయి తీసుకున్నారు. ఈద్ ముబారక్ శుభాకాంక్షలు జరుపుకుంటూ బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు బక్రీద్ పండుగ సందర్భంగా మేక ,గొర్రె పోతులను ప్రత్యక్షంగా కోయించి నిరుపేద కుటుంబాలకు దానం చేశారు. మరికొందరికి విందులు ఇచ్చారు. నిరుపేదలైన ముస్లిం కుటుంబాలకు నూతన వస్త్రాలను దానం చేశారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన కుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా వద్ద తాసిల్దార్ ఎల్లయ్య, నాయకులు తుమ్మల శేఖర్ రెడ్డి, శివకుమార్, నీలి ఆంజనేయులు, గొల్ల వెంకటన్న, ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు జాంగిర్, వలియోద్దీన్, నంద్యాల ఖాదర్, అబ్దుల్ ఖాదర్, సుల్తాన్, ఫసి తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ చౌడాపూర్ -మహబూబ్ నగర్ బస్ నీ ప్రారంభించిన

### - పరిగి ఎంఎల్ఏ శ్రీ గౌరవ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి




**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఎంపీ ఎన్నికల్లో చౌడాపూర్ మండల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల కొడ్ ముగిసిన వెంబడే పరిగి నుంచీ వయ కల్కచర్ల చౌడాపూర్ మరికల్ టు మహబూబ్ నగర్ వరకు బస్ సౌకర్యం కల్పిస్తాను అని పరిగి అసెంబ్లీ ఎంఎల్యే రాంమోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా చౌడాపూర్ కులకచర్ల ముఖ్య నాయకులతో కలిసి బస్సును ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎంఎల్యే రాంమోహన్ రెడ్డికి చౌడాపూర్ మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.ముఖ్యంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ఎంఎల్ఏ రాంమోహన్ రెడ్డికి చౌడాపూర్ మండల నాయకులు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ కాలనీ ప్రజల అవస్థలు





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని బీసీ కాలనీలో డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు నీరు ఎక్కడిదక్కడ నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతుందని . కాలనీవాసులు మాట్లాడుతూ డ్రైనేజీలో మురికినీరు నిలువ ఉండడంతో దోమల పందుల బెడద ఎక్కువైందన్నారు. దీంతో కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని కాలనీనివాసులు వాపోతున్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన దాదాపూ నలుగు ఐదు నెలలు కావస్తున్నా మున్సిపల్ సిబ్బంది ఇటు రావడం లేదని, అధికారులు పాలకులు చొరవ చూపి చెత్తాచెదారం తొలగించాలని, కాలనీ లో కొత్త లైట్ స్థంబాలు, సీసీ రోడ్లు వేయాలని కాలనీవాసులు కోరారు.

# బీసీ కుల గణనను వెంటనే చేపట్టాలి..

### - ఓటర్ల జాబితా ఆధారంగా చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం.. - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం .శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కుల గణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చిన తర్వాత వాటి కనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్తామని కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించి నేడు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు, బిసి రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. సమయం లేదని, కుల గణనను చేయటానికి ఎక్కువ సమయం పడుతుందని తద్వారా ఎన్నికలకు ఆలస్యం జరుగుతుందని ఉద్దేశంతో, కులగణనను కాస్త ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆలోచించడం మానుకోవాలని తెలియజేస్తూ లేనిపక్షంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలతో కలిపి ఉద్యమాలు చేసేందుకు వెనకడుగు వేసేది లేదని ఆయన అన్నారు. కులగణన చేస్తే తమ అధికారాలకు ఎక్కడ దూరం అవుతామని భయపడుతూ, ఎక్కడ ఏ కులం వారు ఎక్కువ వారి సంక్షేమ స్థితిగతులు, వాళ్ళ ఆర్థిక స్థితిగతులు, రాజకీయ స్థితిగతులు అమలు చేయవలసి వస్తుందని ఉద్దేశంతో భయపడి కులగణనను చేయటానికి వివిధ రకాలుగా సాకులు చూపెట్టి వాయిదా వేసి ఎన్నికలకు వెళ్లాలని ప్రయత్నిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వ్యతిరేకిగా ముద్ర పడటమే కాకుండా ఈ స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీల పాత్ర ఏంటో చూపెట్టి, తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ సమాజం మొత్తం ఎదురు చూస్తుందని శ్రీనివాస్ సాగర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు డికె నాయి, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం నిర్వహణకై స్వచ్ఛంద సేవ సంస్థల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో "సఖి కేంద్రం" నిర్వహణ, సేవలు అందించడానికై స్వచ్ఛంద సంస్థల కోసం ఆసక్తి గల రిజిస్టర్డ్ స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ప్రమాణాల ప్రకారం స్వచ్ఛంద సంస్థల యొక్క దరఖాస్తులను ఆహ్వానించ బడును. ప్రమాణాల యొక్క పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారం కొరకు జిల్లా వెబ్సైట్ https://narayanpet.telangana.gov.in నందు చూడగలరు. నిర్ణీత దరఖాస్తు ఫారంలను అన్నీ డాక్యుమెంట్స్‌తో కలిపి జిల్లా సంక్షేమాధికారి గారి కార్యాలయం, మోనప్పగుట్ట దగ్గర, నారాయణపేట నందు ఈ నెల 24 తేది సాయంత్రం 5 గం. లోగా కార్యాలయ వేళలో సమర్పించవలెను అని మహిళలు, పిల్లలు, వికలాంగుల వయో వృద్ధుల శాఖ, నారాయణపేట జిల్లా అధికారి నరసింహ రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం లో సోమవారం నాడు బక్రీద్ పండుగను ముస్లిం లు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముస్లింలు జమా మసీద్ దగ్గరికి వెళ్లి ప్రార్ధనలు చేసి అనంతరం ర్యాలీగా ఈదిగ దగ్గరకు వెళ్లి ప్రార్థన చేశారు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.సోమవారం బక్రీద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చిన్నారెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రవక్తల అచంచలమైన త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదన్న స్ఫూర్తిని చాటిచెపుతోందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ అమ్రాబాద్ లో



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** త్యాగానికి ప్రతీకైన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. ముస్లిం సోదర సోదరీలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని అమ్రాబాద్ లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సొదర్రులు మైనార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పిల్లలు అందరూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూన్నా.

### కాలువ పనులను పరిశీలించిన చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి సోమవారం మండలంలో కాలువ పనులను పరిశీలించారు మండలంలోని పంట పొలాలకు నీరు అందించే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లను పరిశీలించి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు సాగునీరు అందించే కాలువలను మరమ్మతు చేయించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి సోషల్ మీడియాకు ఆర్డినేటర్ గడ్డం వినోద్ తదితరులున్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

### అనుచిత పోస్టులు ఇతరులకు ఫార్వర్డ్ చేసిన వారితో పాటు గ్రూపు అడ్మిన్ బాధ్యుడే..

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ...రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

## జిల్లాలో ఆమోదించబడిన కొత్త మీసేవా సెంటర్ లు

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో 22 కొత్త మీసేవ ఫ్రాంచైజీకి సంబంధించి నోటిఫికేషన్/ప్రెస్ నోట్ ఫిబ్రవరిలో జారీ చేయబడింది. అందుకు జిల్లాలో మొత్తం 334 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి మార్చి నెలలో ఇంటర్వ్యూ నిర్వహించబడింది. చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించగా 315 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు, పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను సాధించిన మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్ట్ ప్రకారం 73 మంది అభ్యర్థులు వారి అనుకూలతను మరింతగా అంచనా వేయడానికి ఇంటర్వ్యూలకు ఆహ్వానించబడ్డారు. మెరిట్ మార్కులు, వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులకు కొత్త మీసేవా కేంద్రాలు మంజూరు చేయబడ్డాయి. కె. రమేష్ అభంగాపూర్, అవుటి వీరేష్ కుమార్, అప్పక్ పల్లి, ఎస్.అనూష చిన్నజెట్రం , బి భాస్కర్, కోటకొండ , ఎస్.సందీప్ నారాయణపేట, ఆర్-కిరణ్ కుమార్ నారాయణపేట, సయ్యద్ ఇమ్రాన్ నారాయణపేట, ఇ.భాస్కర్ రెడ్డి కొత్తపల్లి, సి.లక్ష్మి గోటూరు, శ్రీరాములు కిష్టాపూర్, గోటూరు,ఎం.బాలగంగాధర్ మద్దూరు , రాజేష్ కుమార్ వడ్ల క్యాతన్‌పల్లి , పి.రామచంద్రయ్య గుండ్మాల్, యు.రాజు చిట్యాల్, జి.వినయ్ కన్మనూర్, ఎస్ శ్రీనివాస్ మాగనూర్, ఎం.నంద కిషోర్ పాథర్ చేడ్, ఎన్.రమేష్ ఉందెకోడ్, ఆర్ శ్రీనివాసులు యమ్కీ, ఆమోదించిన అభ్యర్థులు వేరే ఉద్యోగంలో నిమగ్నమై ఉన్నట్లు భవిష్యత్తులో ఏదైనా కనుగొనబడినా లేదా వారు నకిలీ/నకిలీ పత్రాలను అందించినా, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా మీసేవా కేంద్రం. రద్దు చేయబడుతుందని మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులు అన్ని కేంద్రాలు త్వరగా పని చేయడం ప్రారంభించేలా చూడాలని అభ్యర్థులకు తెలియజేసినట్లు నారాయణపేట కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఏరువాక పౌర్ణమి సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేంచే నరేందర్ కేంచే మాధవి కూతురు కేంచేచంద్రలేఖ పదవ తరగతి మోడల్ స్కూల్ నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ప్రజా సేవలో ఎల్లప్పుడూ అండగా ఉండి సహాయం అందించడంలో నేనున్నా అని గుర్తింపు పొందిన వ్యక్తిగా నిలిచారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు దాదాపు 500 మందికి నిత్యవసర సరుకులు అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాధవి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సమాజంలో సహాయం అందజేయాలని పేద ప్రజలకు ఆపద సమయంలో ఏదో రూపంలో సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంచే ఉదయభాను. కేంచే అరుణ డాక్టర్ కేంచే సుదర్శన్.కేంచే బాలరాజ్. భోగం బాలయ్య. చింతను నరసింహులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక - మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక అని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు సోదరీమణులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ త్యాగానికి, కరుణకు, భక్తికి, విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. మహ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం, కరుణ ఐక్యత అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, జాత్రు నాయక్, వేణుగోపాల్, సూర్యవంశం గిరి, నీలస్వామి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, తోట శ్రీను ఉన్నారు.

## పసి పాపపై అత్యాచారం, హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**- ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి**




వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : పెద్దపెల్లి జిల్లాలోని కాట్నపల్లి గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ కాలనీ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తల్లి పక్కలో నిద్రిస్తున్న పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం ఒళ్ళు జలదరించిందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా భయపడే రీతిగా శిక్షలు ఉండాలని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి దుర్ఘటన జరగడం చూస్తుంటే మహిళలకు రక్షణ కరువైందని, పిల్లల్ని ఇంకా ఏ విధంగా పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో మహిళల్ని సరుకుగా మార్చి, డబ్బులు దండుకునే కార్పొరేట్ వ్యవస్థ మారాలని, వారికి కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ గోడగా నిలుస్తూ కఠిన చట్టాలు అమలు చేసినప్పుడే ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, కవిత, శోభ, కాశమ్మ, పార్వతి, శేషమ్మ, నరమ్మ, భాగ్యమ్మ, వెంకటమ్మ,జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు నుండి కొత్తూరుకు

# కొత్తగా బస్ ప్రారంభం

### బస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు,మేజర్‌న్యూస్ (జూన్ 17)ః తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత సెగ్మెంట్ ఇన కొడంగల్‌లోని కొత్తూరుకు తాండూరు డిపో నుంచి సోమవారం నాడు బస్ ప్రారంభమైనది.తాండూరు టౌన్ నుండి వెళ్ళే బస్ ను స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు అధికారులు,ప్రజాప్రతినిధు లు, నేతలతో కలిసి ప్రారంభించారు.ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజల సౌకర్యార్థం మేరకు బస్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.ఈ బస్ తాండూరు నుండి బయలుదేరి యాలల, దేవనుర్ గ్రామాల మీదుగా కొత్తూరు వెళుతుంది అని ఆయన అన్నారు.ప్రయాణికుల సౌకర్యం కోసం అన్నీ ఏర్పాట్లు చేస్తాం అని అన్నారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్మన్ స్వప్న, డిపో మేనేజర్ సమత రెడ్డి, నేతలు కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్, సురేందర్ రెడ్డి, రవిగౌడ్ ' ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, సోమశేఖర్, రాము, తో పాటు పలువురు కండక్టర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



బస్‌ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

## క్రీడలతో మానసికోల్లాసంతో పాటు

# శారీరక దృఢత్వం లభిస్తుంది

- కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకులు మధు, అవినాష్
- డబుల్స్ సీనియర్స్ టోర్నమెంట్‌లో సత్తా సీనియర్స్ చాటిన త్యాడం భాస్కర్, క్రాంతి కుమార్ రెడ్డి, జట్టు విజయం రన్నెర్స్‌గా నవీన్, మేధాన్ష
- జూనియర్ జట్టు సురేందర్ వంశీ రన్నెర్స్ గా శివ నిచ్చెల్ విజేతలుగా నిలిచారు



కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమి క్రీడాకారులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 17)ః క్రీడలతో మానసిక ప్రశాంతతతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని కాల్ బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకులు మధు అవినాష్ లు అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీలోని కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమిలో నిర్వహించిన ఉదయం ఫ్రెండ్స్ టోర్నమెంట్ అత్యంత ఆసక్తికరంగా కొనసాగిందని తెలిపారు. అకాడమిలో జరిగిన పురుషుల సీనియర్స్ డబుల్స్ విభాగం, జూనియర్స్ ఇరు జట్ల క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంతో ప్రతి మ్యాచ్ అద్భుతమైన స్ఫూర్తితో కొనసాగిందని తెలిపారు.ఫైనల్స్ లో సీనియర్స్ త్యాడం భాస్కర్, క్రాంతి కుమార్ రెడ్డి విజేతలుగా నిలువగా, రన్నెర్స్ గా నవీన్, మేధాన్ష, జూనియర్స్ విజేతలు గా సురేందర్ వంశీ నిలువగా రన్నర్స్ గా శివ, నిచ్చెల్ ఉత్తమ క్రీడాకారులుగా కుమారస్వామి, సంతోష్ లు కైవసం చేసుకోగ గెలుపొందిన వారికి ట్రోఫీలను అందజేశారు. అనంతరం బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకులు మధు, అవినాష్‌లు మాట్లాడుతూ ప్రతి గేమ్ లోనూ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఫిటెనెస్ అనేది మన రోజువారీ జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఒక గంట వరకు శారీరక శ్రమ చేయడం తప్పనిసరని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా శారీరకంగా చురుకుగా ఉండాలని, శారీరక దృఢత్వాన్ని ప్రారంభించడానికి బ్యాడ్మింటన్ ఒక అద్భుతమైన ఆట అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవికుమార్, నర్సింహా,కుమార స్వామి శ్రీనివాస్,నర్సయ్య, రంగారెడ్డి,మహేందర్ రెడ్డి,శేషాంక్ రెడ్డి, చంద్రమోహన్, జగదీష్, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలుగా నిలిచిన త్యాడం భాస్కర్ క్రాంతి కుమార్ రెడ్డి

## ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే ఎనలేని కృషి

- బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు



ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుతున్న ముజాహిద్ పూర్ గ్రామస్తులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 17)ః ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి ఎనలేనిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మరికల్ నుండి మహబూబ్ నగర్ వయా ముజాహిద్ పూర్ బస్సు పున ప్రారంభించడంతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నెరవేర్చాలని చెప్పారు. ప్రయాణికుల అవసరాన్ని గుర్తించి బస్సు పున ప్రారంభించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రయ్య, బాలకృష్ణ, నరసింహ, పులింగ చిన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగా అంటేనే త్యాగాలకు ప్రతీక

### – పోచారం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ



బక్రీద్ వేడుకలలో కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ అక్రమ్ అలీ.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 17) : త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని పోచారం మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్రమ్ అలీ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి జామియా మసీదులో బక్రీద్ పర్వదినం వేడుకలు అక్రమ్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోచారం మున్సిపాలిటీ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు బక్రీద శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్రమ్ అలీ మాట్లాడుతూ బక్రీద్ పండగ విశిష్టత వివరించారు. ముస్లింలా పండుగలో బక్రీద్ పండగ ఒకటి ఈ పండగకు ఈదుల్..అజహా, ఈదుల్ జుహ, లేక బక్రీద్ అని అంటారని వివరించారు. ముస్లిం సోదరులు మసీదులో సాముహిక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు అలయ్ బలయ్ ఇచ్చుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదక్, నాయకులు ఇమామ్ సాబ్, షామిద్ మదాని, మహమ్మద్ యూసుఫ్ అలీ, మహమ్మద్ షేర్ అలీ, మహమ్మద్ సర్దార్ పాషా, నజీర్ ఖాన్, మహమ్మద్ జాంగిర్ అలీ, సయ్యద్ ఇమామ్, సయ్యద్ తాహెర్, మహమ్మద్ షానుర్ అలీ, మహమ్మద్ ఆజాం, నిజాం ఖాన్, ముస్లీం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు



రుద్రారంలో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి తదితరులు

# ఘనంగా బక్రీద్ వేడుకలు



కొడంగల్ ఈద్గాలో చిన్నారులతో టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్



బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 17): భక్తి విశ్వాసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ వేడుకలను సోమవారం కొడంగల్ పట్టణంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. స్థానిక జామే మస్జీద్ నుంచి ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు బక్రీద్ విశిష్టతను వివరించారు. కొడంగల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అద్భుతంగా పనిచేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడుతున్న మహిళలు
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లబ్దిదారులకు సలహాలు,సూచనలు ఇస్తూ ప్రొత్సహిస్తున్న డిపిఎం శ్రీనివాస్


వజ్ర దాల్ మిల్ నిర్వహకురాలితో మాట్లాడుతున్న పిఆర్ఆర్‌డి ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,తదితరులు(ఫైల్).


రుద్రారంలో వెంకటేశ్వర ఆయిల్ మిల్‌ను సందర్శించిన డిఆర్‌డిఓ శ్రీనివాస్(ఫైల్).


తోర్మామిడిలో బేకరిని సందర్శించిన ఎన్‌పి మేనేజర్ ఆకాంక్ష శర్మ, తదితరులు(ఫైల్).

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్17)ః వికారాబాద్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లు విజయవంతంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నడుపుతున్నారు. వంటింటిలో ఉండే మహిళలు, గ్రామాలలో వ్యవసాయం చేసే మహిళల నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి యజమానురాళ్లుగా ఎదిగారు. జిల్లాలో 84 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళలు తమతో పాటు అనేక కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో సెర్ఫ్ ద్వారా 77 యూనిట్లు, కెపిఎంజి- డిఆర్పి 7 ఏర్పాటు చేశారు.వారు ఏర్పాటు చేసుకున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు జిల్లాలో అద్భుతంగా పనిచేస్తున్నాయి.


కోస్గిలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి(ఫైల్).

**★ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై శిక్షణ........**

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 450 మహిళా సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు అప్పటి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అప్పటి డిఆర్డిఓ కృష్ణన్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరై మహిళలకు అవగాహన కల్పించారు. అదే రోజు లోన్ సాంక్షన్ లెటర్లను కూడా అందజేశారు. అదేవిధంగా మూడు రోజుల ఇడిపి శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సీసీలు, సి ఓ లు, ఏపీఎంలకు పిఎంఎఫ్ఎంఇ పథకం, డిపిఆర్ తయారీ పై శిక్షణ ఇచ్చారు.

**★ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో నాణ్యమైన ఉత్పత్తులు ......**

వికారాబాద్ జిల్లాలో గల 84 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేసి విక్రయిస్తున్నారు. కందిపప్పు, నూనెలు, పసుపు, కారం, పిండి, పచ్చళ్ళు, పాపడ్లు, బేకరీ ఉత్పత్తుల తోపాటు తదితర నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తున్నారు. పూడూరు మండలం, ఎనకెపల్లి గ్రామంలో వజ్ర దాల్మిల్, కొడంగల్, మండలం రుద్రారంలో అనంత ఆయిల్స్, కుల్కచర్ల మండలం, పుట్టపహడ్‌లో శుభం ఆయిల్స్, యాలాల మండలం, కోకట్ లో భవాని పచ్చళ్ళు, కుల్కచర్ల మండలం, రామ్ రెడ్డి పల్లి గ్రామంలో వెంకటేశ్వర రైస్ మిల్, దౌల్తాబాద్ మండలం, వీర్లపల్లిలో రైతు ఆయిల్స్, బంటారం మండల కేంద్రంలో సిద్ధి వినాయక బేకరీ అండ్ స్వీట్స్, కోటిపల్లి మండల కేంద్రంలో వీరభద్ర ఆయిల్స్, బంటారం మండలం, తొర్మామిడి గ్రామంలో రుచి బేకరీ, మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో హిమవతి తదితర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సమర్ధవంతంగా పనిచేస్తూ నాణ్యమైన ఉత్పత్తులను అందజేస్తున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడం వలన సూపర్ మార్కెట్ నిర్వహకులు, హోల్ సెల్ షాప్ ల యజమాలు ఫుడ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నారు. పిఆర్ - ఆర్డి ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా,సెర్ప్ సిఇఒ, జిల్లా కలెక్టర్, పిఎంఎఫ్ఎంఇ నేషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆకాంక్ష శర్మ, బ్యాంకు అధికారుల తోపాటు పలువురు ఉన్నతాధికారులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించి అభినందించారు. ఈ యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్సులు, ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉన్నాయి. ఈ యూనిట్ల ఉత్పత్తులకు బ్రాండింగ్ లెబిలింగ్, సరైన ప్యాకింగ్ తయారీలో డిఆర్డిఎ అధికారులు సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు.

**★ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్టాల్స్ ఏర్పాటు.........**

ఫిబ్రవరి 21వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి లో నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కు చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఉత్పత్తులను చూసి సీఎం రేవంత్ రెడ్డి తోపాటు ఇతర మంత్రులు నిర్వాహాకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఆర్డి, సెర్ఫ్ సిఇఒ అనితా రాంచంద్రన్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వాహాకులతో మాట్లాడి సలహా, సూచనలు అందజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్ బండ్ పై జిల్లా నుంచి మూడు ఉత్పత్తులతో స్టాల్ ఏర్పాటు చేయగా వాటిలో రెండు ఉత్పత్తులు (వజ్ర దాల్స్, శుభం అయిల్స్ ) ఢిల్లీలో జరగబోయే వరల్డ్ ఫుడ్ ఫెస్టివల్ ఇండియా -2024కు ఎంపికయ్యాయి.

**★పిఎంఎఫ్ఎంఇ పథకం ముఖ్య ఉద్దేశ్యం....**

రన్నింగ్ లో ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ను అభివృద్ధి పరిచి, ఆధునీకరించడానికి 2020-21వ ఆర్థిక సంవత్సరంలో ఏర్పాటు చేశారు. ఈ పథకం కాల వ్యవధి 5 సంవత్సరాలు. 2022వ సంవత్సరం మే 18వ తేదీన కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన ఫండింగ్ ను బ్యాంకులు రుణాల రూపంలో అందజేస్తాయి. లబ్ధిదారులకు ఇచ్చే 35 శాతం సబ్సిడీని కేంద్రం (60 శాతం), రాష్టం (40శాతం)ప్రభుత్వాలు భరిస్తాయి.

### అందరి సహాయ, సహకారాలతో సమర్థవంతంగా పని చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

: జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్



అందరి సహాయ, సహకారాలతో జిల్లాలో ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ యూని ట్లు సమర్థవం తంగా పని చేస్తు న్నాయని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సూర్యతో సోమవారం తెలి పారు. పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి సందీప్ కు మార్ సుల్తానీయా స్ఫూర్తి మరియు ప్రోత్సహం, సిఆర్డి, సెర్ఫ్ సిఇఒ అనితా రాంచంద్రన్, జిల్లా కలెక్టర్, డిఆర్ డిఓ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు, జిఎం- డిఐసి, బ్యాంకు అధికారులు తదితర ఉన్నతాధికారుల ప్రోత్సా హం మరువ లేనిదన్నారు. ఇంకా కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు క్షేత్ర స్థాయిలో బ్యాంకు అధికారు లు, ఎపిఎం, సిసిల సహకారంతో తగిన చర్యలు తీసుకుం టానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.


బంటారంలో సిద్ధి వినాయక స్వీట్స్, బేకరిని సందర్శించిన డిపిఎం శ్రీనివాస్ (ఫైల్).


దాల్ మిల్లుతో లబ్దిదారురాలు (ఫైల్).


లబ్ధిదారులకు ట్రైనింగ్‌లో బ్యాంకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం (ఫైల్).


ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన స్టాల్(ఫైల్).

## బదిలీలు పదోన్నతులలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు - డి ఈ ఓ రవీందర్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బదిలీలు మరియు పదోన్నతులలో ఉపాధ్యాయులు తప్పుడు ధృవపత్రాలు సమర్పించి ప్రాధాన్యత విభాగంలో స్పౌజ్ విభాగం, వికలాంగుల విభాగం, మెడికల్ గ్రౌండ్స్, వితంతు విభాగం మరియు ఇతర విభాగాల నందు లబ్ధి పొందడానికి అక్రమాలు చేసినట్లయితే వారి పైన శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడునని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వరుసగా రెండుసార్లు పదోన్నతులను నిరాకరించి మళ్ళీ ఇప్పుడు పదోన్నతుల తీసుకోవడానికి సిద్ధపడితే వారి పైన కూడా కఠినమైన శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్ర మైన చిన్న చింతకుంటలోని అహ్మదియ్య మహమ్మదీయ మసీదుల లోని ఈద్గాల తోపాటు మండలంలోని వడ్డేమాన్ . ఉంద్యాల. లాల్ కోట. పర్దిపూర్. నెల్లికొండి బండర్ పల్లి గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలోనీ మసీదులలోని ఈద్గాలలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు ఉదయం ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించి ఈద్గాల వద్ద ప్రార్థన చేయడం ఆకర్షించింది మత గురువుల అనుసారంగా ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలైబలై చేసుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మత గురువులు దైవాజ్ఞను అనుసరించి సమాజయుతం కోరి ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలని సందేశం భక్తి మతకు అందిస్తుందని తెలిపారు. తమకు కలిగిన దాంట్లో నుంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆర్ శేఖర్ అహ్మదీయ ముస్లిం సంఘం నాయకులు వజీర్ బాబు అజీమ్. రహమత్ వహీద్ మన్సూర్. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి ఎంపిక

**నారాయణపేట టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని హకీంపేట కరీంనగర్ అదిలాబాద్ లోని స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలు నిర్వహించినట్లు నారాయణపేట జిల్లా యువజన క్రీడాల శాఖ అధికారి శెట్టి వెంకటేష్ తెలిపారు. ఈనెల 21 నుంచి 25 వరకు మండల స్థాయి 29న జిల్లాస్థాయి, జులై 11, 12 తేదీలలో రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. 4వ తరగతి చదువుతున్న 20 మంది బాలురు 20 మంది బాలికలు పోటీల్లో పాల్గొని అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. 4వ తరగతి బాల బాలికలు 2017 సెప్టెంబర్ 1 నుండి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారై ఉండాలి. విద్యార్థులు ఆధార్ కార్డు ఒరిజినల్ నఖలు ప్రతి బోనఫైడ్ సర్టిఫికెట్ మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డ్ పుట్టిన తేదీ కులం ధ్రువీకరణ పత్రం ఐదు ఫోటోలు , ఎంపిక తర్వాత పోటీలకు హాజరకు విద్యార్థులు తప్పకుండా తీసుకొని రావాలి. ఎత్తు, బరువు, 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ రన్ 6ఐ10 మీటర్స్ షటిల్ దన్, మెడిసినల్ బాల్ ఫుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, మెడికల్ టెస్ట్. పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా బిఆర్ఎస్ నాయకులు సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు వనపర్తి ఈద్గా దగ్గర ప్రార్థనల అనంతరం ప్రతి ఒక్కరిని కలిసి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఉపాదక్షులు నీల స్వామి, బి లక్ష్మయ్య, ఎర్ర శ్రీను, గౌరవ కౌన్సిలర్ లు వాకిటి శ్రీధర్, పెండం నాగన్న యాదవ్, గులాం ఖాదర్, ఇమ్రాన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, మీడియా సెల్ కన్వీనర్ నందిమళ్ళ అశోక్, పట్టణ కార్యదర్శి పరం జ్యోతి, జమీల్, మునీ కుమార్, తోట శ్రీను, అలీం, ఖాదర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# తిన్న తిండికి బిల్లు కట్టమన్నందుకు దాడి...?

- పోలీసులకు ఫిర్యాదు చేసిన హిల్ పార్క్ హెూటల్ యాజమాన్యం...
- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు మరొకరు పరారిలోఉన్నట్లు వెల్లడి...
- నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపాజీ వెల్లడి...

**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలనగర్ మండల కేంద్రంలోని హిల్ పార్క్ రెస్టారెంట్లో ఆదివారం రాత్రి భోజనం చేసినందుకు బిల్లు కట్టాలని హెూటల్ సిబ్బంది సదరు వ్యక్తులకు సూచించగా నిరాకరించడమే కాకుండా వారిపై దాడులకు పాల్పడ్డారని బాలనగర్ ఎస్సై తిరుపాజి తెలిపారు. సోమవారం ఈమెరకు దాడి చేసిన నలుగురిలో సభవట్ శ్రీనివాస్ నాయక్, భాస్కర్ నాయక్, రమేష్ నాయక్‌లను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. దాడి చేసిన మరొక వ్యక్తి మహేష్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. వీరిపై హెూటలల్ యజమాని జావిద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాన్ బెలబుల్ కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని వెల్లడించారు.

## కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

- సుమారు ఐదు లక్షల ఆస్తి నష్టం
- లబోదిబోమంటున్న గొర్రెల కాపరులు





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** అభం శుభం తెలియని గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పర్దిపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు పూజారి శ్రీశైలం 25 గొర్రె పిల్లలు ,కావలి చంద్రప్ప, పూజారి చెవిటి మల్లప్ప లకు చెందిన 50 గొర్రె పిల్లలను వలవేసి ఉంచి తమ గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. ఈ గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేసి చంపేశాయని గొర్రెల కాపరులు కన్నీటిపర్వతమై తెలిపారు. కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెపిల్లలు విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. గ్రామంలో విచ్చలవిడిగా కుక్కల స్వైర విహారం చేస్తున్నాయని బాధితులు తెలుపుతున్నారు. గొర్రె పిల్లలు పెరిగి ఆర్థికంగా బలపడతామని ఆశించామని కుక్కల స్వైర విహారంతో తమ గొర్రె పిల్లలు చనిపోయి తీవ్రంగా నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. గ్రామంలో కుక్కల స్వైర విహారాన్ని అరికట్టి, కుక్కల దాడిలో తమ గొర్రె పిల్లలను కోల్పోయిన గొర్రె కాపరులను ప్రభుత్వ ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట రాము కోరారు.

## 1000 బీడీలకు రూ.235 చెల్లించాలి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** బీడీ యాజమాన్యంతో కార్మిక సంఘాల ప్రతినిధులకు జరిపిన దశల వారి చర్చల్లో 1000 బీడీలకు పీఎఫ్ తో కలుపుకొని రూ.235 చెల్లించాలని ఇరు వర్గాల మధ్య ఒప్పందం జరిగింది. చట్ట ప్రకారం గ్రాట్యుటి ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్ చెయ్యగా మరొక సారి చర్చిస్తామని బీడీ యాజమాన్యాలు చర్చలను వాయిదా వేశారు. బీడీ యజమానులు బీడీ కార్మికులకు పెంచిన కూలి రూ.235 గాను రూ.230 చెల్లిస్తున్నట్టు వివిధ కారా?నాలో కార్మికులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. బీడీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి యాదగిరి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒప్పందానికి విరుద్ధంగా రూ 230 ఇవ్వడం సరైనది కాదని ఆయన అభిప్రాయం తెలిపారు. గతంలో పీఎఫ్ కలుపుకొని పీఎఫ్ లేని కార్మికులకు కూడా సమాన వేతనం ఇచ్చారు. ప్రస్తుతం పీఎఫ్ లేని కార్మికులకు రూ 230 ఇచ్చి వేతనం లోంచి ఐదు రూపాయలు కోత చేయడానికి తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గ్రాట్యుటీ కూడా చట్ట ప్రకారం బీడీ కార్మికులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి...

**మక్తల్ మేజర్ న్యూస్ :** త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ఎమ్మెల్యే వాకిటి



శ్రీహరి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మఖ్తల్ పట్టణంలోని ఈద్గా వద్ద ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన తర్వాత, ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీక భారతదేశం అని అన్నారు. ఈకార్యక్రమంలో కట్టా సురేష్ గుప్తా, కావలి తాయప్ప, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, లాలా, రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112, 7702532903